# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 152 గుంటూరు, బుధవారం 11- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-









## లోక్‌సభ స్పీకర్ కీలక నిర్ణయం..

# అప్పటి వరకూ సభకు దూరం

**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానం పై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించా లంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని విపక్షాలు తప్పుపడుతున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపో వడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నా యి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళ వారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు.

# ఏపీ ఇక హార్టికల్చర్ హబ్

**ఢిల్లీ, ఫిబ్రవరి 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇవాళ ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కేంద్ర గ్రామీణా భివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వ్యవసా యం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. పథకం కింద ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులు విడుదల చేయాలని చంద్రబాబు కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.216 కోట్లు ఇవ్వాలని చంద్రబాబు విన్నవించారు.

వీటికి.. చేయూతనివ్వండి: సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల మేర సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని, అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం..



కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.అన్నింటికీ అండగా ఉంటాం: కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా 10 శాతం ఉందని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో జీడిపప్పు, కాఫీ, కోకో, కొబ్బరి ఎక్కువగా పండుతోందని, రైతులకు మద్దతు ధర దక్కేలా చూస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఏపీ పాత్ర కీలకమన్నారు. ఏపీ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందు కోసం కేంద్రం ప్రత్యేక బృందాన్ని నియమించిందని చెప్పారు. కేంద్ర పథకాలు, సాంకేతికత విషయంలో ఏపీకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మత్స్యరంగం, పశు పోషణ అభివృద్ధికి సాయం చేస్తున్నట్టు చెప్పారు. సేంద్రియ సాగు, పామాయిల్ ఉత్పత్తిలో ఏపీ బాగా పనిచేస్తోందన్నారు. సేంద్రియ సాగు విస్తరణకు అన్ని విధాలుగా సాయం చేస్తామని కేంద్రమంత్రి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హామీ ఇచ్చారు. అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన సమావేశ వివరాల్ని సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్'ఖాతాలో ఫొటోలతో సహా వెల్లడించారు.


# మహాపాపానికి ఒడిగట్టిన జగన్

## మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, ఫిబ్రవరి 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతిలో శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం చేసి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మహా పాపానికి ఒడిగట్టాడని ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై జగన్ అండ్ కో చేస్తున్న వ్యాఖ్యలపై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా బుకాయింపు మాటలు మానుకోండంటూ వారికి సూచించారు. మంగళవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర విలేకర్లతో మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని ఒక బఫూన్‌లా మాట్లాడుతున్నాడంటూ మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరిగిందని ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) స్పష్టంగా చెబుతున్నా జగన్ అండ్ కో బుకాయించేలా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. 2019లో నిబంధనలు సడలించడం వల్లే లడ్డూ తయారీలో కల్తీ జరిగిందని సిట్ తన నివేదికలో స్పష్టం చేసిందని వివరించారు. ఒక వైపు మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కల్తీ జరిగిన మాట వాస్తవమే అని చెబుతున్నారని గుర్తు చేశారు. కానీ ఆ కల్తీ ఎలా జరిగిందో తనకు తెలియదంటూ తప్పించుకునే మాటలు మాట్లాడుతున్నారని వైవీ సుబ్బారెడ్డిపై కొల్లు రవీంద్ర నిప్పులు చెరిగారు.

వైసీపీకి చెందిన వైవీ సుబ్బారెడ్డే కల్తీ జరిగిందని చెబుతుంటే.. ఆ పార్టీ నేతలు మాత్రం బుకాయింపు మాటలు మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. అయోధ్యకు పంపిన లడ్డూలు తిరుపతి నుంచి పంపలేదని పేర్ని నాని చెబుతున్నాడని.. అంటే తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని ఒప్పుకున్నట్టేగా అంటూ పేర్ని నానికి చురకలంటించారు. జగన్ చేతిలో కీలుబొమ్మల్లా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కలియుగ దైవంతో పెట్టుకున్న వారు గతంలో ఏమైపోయారో చూశామన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కి సైతం కలియుగ దైవం తప్పక శిక్ష వేస్తాడని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.




# పుస్తకం స్టేటస్ ఇదీ..

## మౌనం వీడిన మాజీ ఆర్మీ చీఫ్ నరవణే

**న్యూఢిల్లీ:** 'భారత సైన్యం మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణె రచించిన ఆత్మకథ 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' వివాదంలో చిక్కుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ పుస్తకంపై రక్షణ మంత్రిత్వ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న తరుణంలోనే.. ప్రచురణ సంస్థ 'పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా' కీలక ప్రకటన చేసింది. ఈ పుస్తకం ఇప్పటి వరకు అటు ముద్రణ రూపంలో కానీ, ఇటు డిజిటల్ రూపంలో కానీ అధికారికంగా విడుదల కాలేదని స్పష్టం చేసింది. దీంతో మరి ఈ పుస్తకం రాహుల్ గాంధీ చేతిలోకి ఎలా వచ్చింది? దీనిపై సదరు సంస్థ ఎలాంటి చర్యలు తీసుకోబోతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

కాపీరైట్ ఉల్లంఘనపై 'పెంగ్విన్' సీరియస్ పెంగ్విన్ సంస్థ తన వివరణలో అత్యంత కఠినమైన వ్యాఖ్యలు చేసింది. "నరవణె పుస్తక ప్రచురణ హక్కులు కేవలం మాకే ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు మేం ఒక్క కాపీని కూడా మార్కెట్లోకి విడుదల చేయలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో లేదా పీడీఎఫ్ రూపంలో చక్కర్లు కొడుతున్న కాపీ అక్రమమైనది. ఇది కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. ఇలాంటి అనధికారిక ప్రతులను పంపిణీ చేస్తున్న వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం" అని సంస్థ హెచ్చరికలు జారీ చేసింది.

పెంగ్విన్ ప్రకటనను బట్టి.. పరోక్షంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కూడా చర్యలు తీసుకోబోతున్నట్లు అర్థం అవుతోంది. ఎందుకంటే ఆయన ఈ పుస్తకాన్ని నేరుగా పార్లమెంటుకు తీసుకు వచ్చి రచ్చ చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ ఈ పుస్తకాన్ని సభకు తీసుకురాగా.. రక్షణ శాఖ అనుమతి నిరాకరించిన పుస్తకాన్ని రాహుల్ ఎలా తెచ్చారని అధికార పక్షం ప్రశ్నించింది. అయితే దీనికి సమాధానం చెప్పని రాహుల్ గాంధీ.. తాను దీనిని ప్రధాని మోదీకి బహుమతిగా ఇస్తానని సభలో చెప్పగా.. ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చెలరేగింది.

**రంగంలోకి ఢిల్లీ పోలీసులు.. ఎఫ్ఐఆర్ నమోదు**

పుస్తకం ఇంకా ప్రచురణ కాకముందే దానికి సంబంధించిన పీడీఎఫ్ ప్రతులు కొన్ని వార్తా సంస్థల వెబ్‌సైట్లలో, సోషల్ మీడి

2 లో

# అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం చంద్రబాబు థ్యాంక్స్

**న్యూఢిల్లీ/అమరావతి, ఫిబ్రవరి 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఢిల్లీ పర్యటన మంగళవారం బిజీ బిజీగా సాగుతోంది. కేంద్ర మంత్రులతో ఆయన వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు రైల్వే ప్రాజెక్ట్‌లతో కూడిన వినతి పత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసి, కొత్త రైలు మార్గాలలో సర్వీసులను నడపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇటీవల బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్ – బెంగళూరు, హైదరాబాద్ – చెన్నై, చెన్నై – బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్ల గురించి ఈ భేటీలో ప్రస్తావించారు చంద్రబాబు. అలాగే ఏపీ మీదుగా వెళ్లే మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడం పట్ల కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా



ధన్యవాదాలు తెలిపారు.

ఇక బెంగళూరు – చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్.. తిరుపతిని అనుసంధానం చేసేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారు సీఎం. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి

2 లో

# పుస్తకం స్టాటస్ ఇదీ..

## మౌనం వీడిన మాజీ ఆర్మీ చీఫ్ నరవణే

యా ప్లాట్‌ఫారమ్‌లలో దర్శనమివ్వడాన్ని ఢిల్లీ పోలీసులు తీవ్రంగా పరిగణించారు. దీనిపై సోమవారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రచురణకు ముందు సిద్ధం చేసిన ముసాయిదా ప్రతిని ఎవరో అనధికారికంగా వెలుగులోకి తెచ్చారని ప్రాథమికంగా గుర్తించారు.

ఈ పుస్తకంపై వివాదం ఎందుకు?

భారత్–చైనా సరిహద్దుల్లోని గాల్వన్ లోయ ఘర్షణలు, అగ్నిపథ్ పథకం రూపకల్పన వంటి అంశాలపై నరవణె తన పుస్తకంలో నిర్మొహమాటంగా కొన్ని వ్యాఖ్యలు చేశారని ప్రచారం జరుగుతోంది. దేశ భద్రత దృష్ట్యా ఇవి బహిర్గతం కావడం సరికాదని రక్షణ శాఖ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే పుస్తకం ఇంకా 'సెన్సార్' ప్రక్రియలో ఉండగానే ఇలా బయటకు రావడం సంచలనంగా మారింది.

## అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం చంద్రబాబు థ్యాంక్స్

ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలని మంత్రిని కోరారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు.

దేశంలో ఉత్తర – దక్షిణ ప్రాంతాలను కలిపేలా ఇటార్సీ – విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలని అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్ – చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలని కోరారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను అనుసంధానించేలా వివిధ కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని మంత్రిని సీఎం విజ్ఞప్తి చేశారు.

అదే విధంగా.. విశాఖ – విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ – కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి – చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ – శ్రీశైలం – మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి మీదుగా విజయవాడ – బెంగళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలన్నారు. ఇక వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీల నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని అశ్వినీ వైష్ణవ్ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు.


## రేపు జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న వైసీపీ..



**క్రైమ్ కౌంటర్ న్యూస్...**ఇవాళ రాత్రి 08:30 గంటలకు బెంగుళూరు నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..

## ఐఎఫ్ఆర్‌కు ముమ్మర ఏర్పాట్లు

**ఫిబ్రవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న మిలాన్–2026, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలకు బీచ్‌రోడ్డులో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యమైనది ఇంటర్నేషనల్ సిటీ పరేడ్. అన్ని దేశాల నౌకాదళ ప్రతినిధులతో 19వ తేదీ సాయంత్రం ఆర్‌కే బీచ్‌రోడ్డులో పరేడ్ నిర్వహించనున్నారు. సుమారు రెండు కి.మీ. పొడవున సాగే ఈ పరేడ్‌లో ఆయా దేశాలకు చెందిన సంస్కృతీ సంప్రదాయాలను ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమానికి వీక్షించడానికి మూడు లక్షల మంది ప్రజలు వస్తారనే అంచనాతో బీచ్‌రోడ్డులో గ్యాలరీలు, బారికేడ్లు ఏర్పాటుచేస్తున్నారు. బీచ్‌లో ముఖ్య అతిథుల కోసం ఒకవైపు, ప్రేక్షకుల కోసం మరోవైపు గ్యాలరీలు నిర్మిస్తున్నారు. నోవాటెల్‌లో అంతర్జాతీయ నేవీ సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



## అనురాగ దేవత మా అమ్మ



**బిక్కవోలు క్రైం కౌంటర్ ఫిబ్రవరి 10** కనిపించే దేవత అమ్మ అని మాకు జన్మనిచ్చి ఎంతో ఆప్యాయంగా పెంచి ప్రయోజకులను చేసిన మా అమ్మ మాకు అనురాగ దేవత అని కర్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ రోజు తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం కీర్తి శేషులు పెద్దలు కర్రి గంగిరెడ్డి గారి కుమారుడు సుబ్బారెడ్డి గారి భార్య స్వర్గీయ బుల్లెమ్మాయి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు శ్రీనివాసరెడ్డి బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ బుల్లెమ్మాయి ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు.

ఒక మంచి ఇల్లాలుగా అందరిగా ఆదర్శంగా జీవితం గడపిన బుల్లెమ్మాయి అందరితో ఎంతో ఆప్యాయంగా ఉండేవారు. ఇప్పటికి ఆ కుటుంబ సభ్యులు బంధువులు ఇరుగు పొరుగు వారు ఆమెను తలచుకొంటూ ఉంటారు.

ప్రతీ సంవత్సరం ఆమె జ్ఞాపకార్ధం పేదల ఆకలి తీరుస్తూ ఆమెజ్ఞాపకాలు తలచుకొంటూ ఉంటారు. ఈ సందర్భంగా కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి స్వర్గీయ బుల్లెమ్మాయి ఆత్మ శాంతి కోరుతూ నివాళులు అర్పించారు.

## ఓ వికలాంగుని ఆవేదన



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం కాశిపాడు గ్రామానికి చెందిన సబాస్ భద్రాచలం పుట్టుక రిత్యా వికలాంగులుడు . పొట్టకూటి కోసం గ్రామంలో తన ఇంట్లో పిండి మర ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు . అతనితోపాటు కుటుంబ సభ్యులు కళ్ళు అంతంత మాత్రమే కనబడే తమ్ముడు ఒక వృద్ధుడు ఉన్నారు. భద్రాచలం పిండి మర ఏర్పాటు చేయటం ఇష్టం లేని, అతను అంటే గిట్టని ఒక మహిళ తరచు అతను పై ఫిర్యాదులుస్తూ ఇబ్బందికి గురిచేస్తుంది గ్రీవెన్స్ అంటూ కలెక్టర్ టు అంటూ ఫిర్యాదులు పెట్టి పొట్ట కాడ కూడుతీస్తుందని బాధితుడు భద్రాచలం మంగళవారం మీడియా ముందు వాపోయారు . తరచూ పిండి మర మిషన్ వైర్లు అధికారులు కట్ చేస్తూ జీవనానికి ఆటంకం కలిగిస్తున్నారని భద్రాచలం ఆవేదన వ్యక్తంచేశారు . సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయవలసిందిగా భద్రాచలం కోరారు .

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణ్







**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జె కే సి కాలేజీ రోడ్ లోని తాడికొండ నియోజకవర్గ తెదేపా పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన 32లక్షల 26వేల 232రూపాయలలి చెక్కులను లబ్దిదారులకు,తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మంగళవారం లబ్దిదారులకు అందజేశారు.

## అన్నదాత సుఖీభవ



**బిక్కవోలు క్రైం కౌంటర్ పిబ్రవరి 10**ఆకలి తో ఉన్న వారి ఆకలి తీర్చాలి అంటే దానికి ప్రాంతంతో పనిలేదు. ఆకలి తీర్చడంలో తృప్తి ఉంది.మన కడుపు నిండటంకాదు ముఖ్యం ఎదుటి వాడి ఆకలి తీరిందా అని ఆలోచించేవాడే మహానుభావుడు. ఎవరి స్వార్ధం వాళ్లు ఆలోచించుకొనే ఈ రోజులలో ఆకలి తో ఉన్న వారి ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యం తో హైదరాబాద్ శ్రీ సు దీంద్ర సేవా సమితి వారు కొండేపూడి సుబ్బారాయుడు సీతా మహాలక్ష్మి వారి కుమార్తె భవాని శ్రీ కీర్తి అల్లుడు సుధీంద్ర విశ్వనాధ్ మనుమడు కార్తికేయ తరపున బిక్కవోలు మండలం బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే నిరుపేదల అన్నదాన కార్యక్రమం కు హాజరై స్వయంగా అందరికీ వడ్డించి ఆకలి తీర్చారు. తృప్తిగా భోజనం చేసి ఆకలి తీరిన వృద్ధులు అన్నదాత సుఖీభవ అని వారిని ఆశీర్వదించారు.వీరితో పాటు ఐ టి సి ఉద్యోగులు రాఘవేంద్ర రావు, పాసదుల నాగేశ్వరావు, కె సందీప్ పాల్గొన్నారు.

ఈ సృష్టిలో అన్నదానంను మించిన దానం లేదు. ఎందులోనూ లేని తృప్తి అన్నదానం లో ఉంది. ఇక్కడ జరిగే అన్నదానం విషయం బలభద్రపురం కు చెందిన ఐ టి సి ఉద్యోగి పసాదుల నాగేశ్వరావు (నాగు) ద్వారా తెలుసుకొని తాము స్వయంగా వచ్చి చూసి ఇక్కడ అన్నదానం చేశామని ఎంతో తృప్తిగా ఉందని వారు తెలిపారు. ఇంతమంది అన్నార్థులకు ఈ ట్రస్ట్ అండగా నిలిచి జరుపుతున్న అన్నదానం గొప్పవిషయం అని ట్రస్ట్ నిర్వాహకులను వారు ప్రశంశించారు. ప్రాంతం తో పనిలేకుండా ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఇక్కడకు వచ్చి అన్నదానం చెయ్యడం గొప్ప మానవత్వం అని ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. మాకు అండగా మీరు చేసిన ఈ అన్నదాన కార్యక్రమం ఎప్పటికి మరువలేమని, మీతో ఉన్న ఆ సమయం మా ఆత్మీయులతో గడపినట్లు ఉందని కృష్ణా రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా కృష్ణా రెడ్డి అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉక్కు కార్మికుల సమ్మె రేపు

**సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్టు అఖిలపక్షం ప్రకటన**

**విధులకు నాన్ ఎగ్జిక్యూటివ్‌లు, కాంట్రాక్టు కార్మికులు దూరం**

**అధికారులకు 12 గంటల చొప్పున విధులు**



**ఫిబ్రవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**స్టీల్‌ప్లాంటు కార్మికులు గురువారం సార్వత్రిక సమ్మెలో పాల్గొననున్నారు. నాన్–ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వాటిని యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కార్మికవర్గం డిమాండ్ చేస్తోంది. నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. ప్లాంటులో ప్రస్తుతం సుమారు తొమ్మిది వేల మంది ఉద్యోగులు, మరో తొమ్మిది వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. ఒకేసారి అంతా సమ్మె చేయనున్న నేపథ్యంలో యాజమాన్యం ప్రత్యామ్నాయంపై ప్రణాళిక సిద్ధం చేసింది. సమ్మె విరమించుకోవాలని ముందుగా కార్మిక సంఘాలను కోరింది. దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నామని కార్మిక సంఘాలు స్పష్టం చేయడంతో ఎగ్జిక్యూటివ్‌లంతా 12 గంటల చొప్పున విధులు నిర్వర్తించాలని ఆదేశించింది.

కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవి..

- ఉత్పత్తి ఆధారిత వేతనాలపై ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి
- పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు చెల్లించాలి
- నిలిపివేసిన హెచ్ఆర్ఏ, ఈఎల్ పునరుద్ధరించాలి
- టౌన్‌షిప్ క్వార్టర్స్‌లో నివాసితులకు విద్యుత్ చార్జీలు తగ్గించాలి
- కార్మికులకు 15 సీఎల్స్ ఇవ్వాలి
- గ్రాట్యుటీ రూ.25 లక్షలకు పెంచాలి
- స్టీల్‌ప్లాంటును సెయిల్‌లో విలీనం చేయాలి

ఈవోఐ టెండర్లను రద్దుచేయాలి

- తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

నిర్వాసిత నిరుద్యోగులకు న్యాయం చేయాలి

అధికారులకు 12 గంటల డ్యూటీ నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు ఒకరోజు సమ్మెకు పిలుపునివ్వడంతో అధికారులు గురువారం 12 గంటల చొప్పున విధులు నిర్వహించాలని ఉక్కు యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చింది. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు ఒక షిఫ్ట్, రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటల వరకు మరో షిఫ్ట్‌గా ప్రకటించింది. ముఖ్యమైన విభాగాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# 40 రోజులు పూర్తి చేసుకున్న ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్







**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటన కార్యక్రమాన్ని అచ్చంపేట మండలం మిట్టపాలెంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు. ప్రజల సమస్యల పై స్వయంగా అర్జీలను స్వీకరించి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే.ప్రజలు కూటమి ప్రభుత్వ పాలన పై సంతృప్తితో ఉన్నారన్న ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే. గ్రామ నాయకులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే.కార్యక్రమంలో అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, చిగురుపాడు సర్పంచ్ టిడిపి నాయకులు గంధం కోటేశ్వరరావు, బుచ్చిబాబు, మండల రెవెన్యూ అధికారులు శ్రీనివాసరావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పలు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** నకరికల్లు మండలం తురకపాలెం గ్రామం నందు ముప్పై రెండు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన. మరియు కోటి రూపాయలతో నకరికల్లు గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న సిసి రోడ్ మరియు డ్రైన్స్ కు శంకుస్థాపన.గుండ్లపల్లి గ్రామం అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ కాలనీ నందు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మంచినీటి సరఫరా పథకం ప్రారంభోత్సవం. మరియు గోకులం షెడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు.
అభివృద్ధి మరియు సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం
గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం
ఐదేళ్లపాటు వైసీపీ విధ్వంసం పాలన కొనసాగిన తర్వాత మళ్లీ మన పల్లెలు అభివృద్ధి బాటపడుతున్నాయి
జగన్ హయాంలో రాక్షస ,అరాచక పాలన సాగింది..కూటమి ప్రభుత్వం లో ప్రజాస్వామ్య పాలన జరుగుతుంది ..
ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆధికారంలోకి రావటంతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని సమిక్షించారు ..
ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు
గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ ని నాశనం చేసారు
జగన్ ఎన్ని నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.
ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితోనే రాజధాని కలలు సాకారం
ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నాం
ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రవీణ్







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట మండలం మిట్టపాలెంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .
అచ్చంపేట మండలంలో 7 మందికి మంజూరైన రూ.6,20,691 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.
ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తుందన్న ఎమ్మెల్యే. అనారోగ్యం భారిన పడి వైద్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్న ఎమ్మెల్యే.
పేదల ఆరోగ్యం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యమన్న ఎమ్మెల్యే.
కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లు సిద్ధం..!

నూజివీడులోనూ చురుగ్గా పనులు.. లబ్ధిదారులు హర్షం
ప్రతి ఒక్కరి సొంత ఇంటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో భవన నిర్మాణాలు చేపట్టాయి. వైసీపీ అధికారంలోకి రాగానే వీటికి చెదలు పట్టించారు. ఉగాది నాటికి తొలి విడత ఇళ్లను పంపిణీ చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించడంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెంలలో పనులు పట్టాలెక్కాయి.
ఏలూరు టూ టౌన్/నూజివీడు, ఫిబ్రవరి 10:లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అప్పగించే చర్యలను ప్రభు త్వం వేగవంతం చేసింది. ఏడేళ్ల నుంచి కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న లబ్ధిదా రులకు మొదటి విడత ప్రారంభించిన గృహా లను ఉగాది పండుగకు అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ చేశారు. ఏలూరు, నగర పాలక సంస్థ పరిధిలో టిడ్కో గృహాలను 2వ విడత ప్రారంభించిన వాటిని జూన్ నాటికి అందజేసేలా పనులు ప్రారంభించారు. 2018 లో ప్రారంభించిన గృహాలు 2019 నాటికి దాదాపు 90 శాతం పూర్తయ్యాయి. నాటి తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారులకు అప్ప గించే క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో ఆగిన గృహాలు దాదాపు పాడయ్యే దశకు చేరుకున్నాయి. టిడ్కో గృహాలలో పిచ్చి మొక్కలు, పాముల పుట్టలు, ఏర్పడ్డాయి. కొన్ని గృహాలకు స్లాబ్‌లు ఊడిపోయే పరిస్థితి ఏర్పడింది. గోడలు పగుళ్లు ఏర్పడ్డాయి. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో వీటి ఊసెత్తలేదు. కూటమి ప్రభుత్వం రాగానే వీటికి మరమ్మ తులు ప్రారంభించి, నూతన గృహాలుగా తయారు చేస్తున్నారు. ఏలూరులో అప్పటి టీడీపీ ప్రభుత్వం 11,816 టిడ్కో గృహాలను పేదలకు మంజూరు చేసింది. వీటిలో 6,480 ఇళ్లు మొదటి విడతగా ప్రారంభించారు. వీట న్నిటికి బ్యాంకులతో అగ్రిమెంట్ జరిగింది. బ్యాంకు లోన్‌లు మంజూరుచేశారు. ఈ లోన్‌లతో వచ్చిన డబ్బును వైసీపీ ప్రబుత్వం సొంత అవసరాలకు వాడుకుంది. లబ్ధిదారులకు బ్యాంకులు ఈఎంఐలు కట్టమని నోటీసులు పంపారు. డబ్బులు కట్టించుకుని మరీ గృహాలు అప్పజెప్పకుండా 2208 గృహాలు మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం అంగీకరిం చింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 2208 గృహాలను ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తోంది. పోణంగిలో కట్టిన ఈ గృహాలకు అధికారులు మరమ్మత్తులు చేశారు. రంగులు వేస్తున్నారు. జూన్ నాటికి పనులు పూర్తి చేసి లబ్ధిదారు లకు అప్పగిస్తామని టిడ్కో ఎగ్జిక్యూటీ వ్ ఇంజనీర్ నారాయణరావు తెలిపారు.
నూజివీడులో పనులు ప్రారంభం
నూజివీడు మున్సిపల్ పరిధిలో ఎంఆర్ అప్పారావు కాలనీలో నిర్మిస్తున్న టిడ్కో భవన నిర్మాణాలను తిరిగి ప్రారంభించడంతో లబ్ధి దారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పీఎంఏవై ఎన్టీఆర్ కాలనీలో లబ్ధిదారుల్లో ఆశలు చిగురి స్తున్నాయి. పీఎంఏవై ఎన్టీఆర్ కాలనీలో భాగంగా నూజివీడు మున్సిపల్ పరిధిలో మొత్తం 4,030 ప్లాట్‌లను మంజూరు చేయ గా 2,670 మంది లబ్ధిదారుల వాటా చెల్లిం చారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో శర వేగంగా నిర్మాణ పనులను చేపట్టి 2019 ఎన్నికలకు ముందు లబ్ధిదారులకు కేటాయిం చారు. తనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ పట్టించుకోకపోవడంతో భవనాలు చిట్ట డవిని తలపించాయి. తిరిగి కూటమి ప్రభు త్వం ఏర్పడిన అనంతరం టిడ్కో భవనాలను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేప ట్టిన ప్రభుత్వం చివరి దశలో ఉన్న నిర్మాణా లను తిరిగి ప్రారంభించడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి.
అప్పుల ఊబిలో లబ్ధిదారులు..
సొంత ఇంటి కలను నిజం చేసుకుందామ ని ఆశతో వాటా సొమ్ములు చెల్లించిన వారిలో రెండు విభాగాల లబ్ధిదారులు అప్పుల ఊబి లోకి కురుకుపోయారు. ఏ విభాగంలో రూ. 500 లబ్ధిదారుల వాటాతో 360 చ.అడుగులు, బి విభాగంలో రూ.50,000 లబ్ధిదారుని వాటాతో 400 చదరపు అడుగులు, సి విభాగంలో లక్ష రూపాయలు వాటాతో 430 చదరపు అడుగులు జి ప్లస్ త్రీ అపార్ట్మెంట్‌లను కేటాయించారు. జీ ప్లస్ త్రీ భవనాలను పొందేవారు లబ్ధిదారుని వాటా పోను మూడు లక్షల నుంచి నాలుగు లక్షల 60 వేల వరకు లబ్ధిదారుల బ్యాంక్ రుణాల రూపేణ చెల్లించాలి. అందిన కాడికి అప్పులు తీసుకొచ్చి లబ్ధిదారుని వాటా చెల్లించిన లబ్ధిదారులకు వైసీపీ ప్రభుత్వం జలక్ ఇచ్చింది. జగనన్న ముఖచిత్రంతో పట్టాలను జారీ చేసిన గత వైసీపీ ప్రభుత్వం బ్యాంకర్ల నుంచి లబ్ధిదారుల పేరుతో నూజివీడు నియోజకవర్గం నుంచి దాపు రూ.10 కోట్ల వరకు బ్యాంకుల నుంచి రుణం పొంది ప్రభుత్వ ఖాతాకు జమ చేసుకోవడంతో లబ్ధిదారులు అప్పుల ఊబిలోకి వెళ్లారు. వైసీపీ ప్రభుత్వం రెండేళ్లపాటు రుణాల చెల్లింపునకు మారిటోరియం విధించగా, టిడ్కో భవన నిర్మాణాలు ఒక్క అడుగు ముందుకు పడకుండానే మారటోరియం సమయం పూర్తి కావడంతో లబ్ధిదారులకు బ్యాంకర్ల నుంచి నోటీసులు జారీ అయ్యాయి. తదనంతరం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం గత ఏడాది వచ్చిన వరదల నేపథ్యంలో రుణాలు చెల్లింపులను వాయిదా వేయడంతో కొంత మేరకు లబ్ధిదారులకు ఉపశమనం కలిగింది. అయితే నివేసన గృహాలు పొందే సమయానికి పీకల్లోతు అప్పుల్లోకి కూరుకుపోయే పరిస్థితుల్లో తమకు ప్రభుత్వం ఉపశమనం కలిగించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.
అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏలూరు జిల్లాలోని 1045 లే అవుట్లలో ఖాళీగా వున్న సెంటు స్థలం చొప్పున 4,678 పట్టాలు మంజూరు చేయనుంది. ఈ మేరకు రెవెన్యూ యంత్రాంగం గ్రామాల్లో సర్వేలు, పరిశీలనలను పూర్తిచేసింది. జిల్లాలోని నగరం, మునిసిపాలిటీ, గ్రామాల్లోని 510 ప్రాంతాల్లో 1045 లేవుట్లను గతంలో వేశారు. ఇందులో ఖాళీగా వున్న 4,678 స్థలాలకు ఇంటి పట్టాలను ఇచ్చేందుకు అధికారులు పరిశీలన చేశారు. వీటిలో నియోజకవర్గాల వారీగా.. కైకలూరులో 1,228, దెందులూరు 887, నూజివీడులో 631, చింతలపూడి 552, పోలవరం 451, ఏలూరు 270, ఉంగుటూరు 152తోపాటు ద్వారకా తిరుమల మండలంలో 507 స్థలాలు వున్నాయి. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే సెంటు చొప్పున (48 గజాలు) పట్టాలను జారీ చేయడానికి రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇటీవల జిల్లా సమీక్ష కమిటీ సమావేశం (డీఆర్సీ)లో ఇళ్ల పట్టాల కేటాయింపు చర్చ సాగింది. అర్హులు వుంటే వారికి వీటిని అందజేయాలని తీర్మానించారు. ఇళ్ల పట్టాల పంపిణీపై ప్రభుత్వం త్వరలో పూర్తి స్పష్టత ఇవ్వనుంది.


# సినిమా



## పవన్ కల్యాణ్ సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షోకు వెళ్లి పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న టాలీవుడ్ హీరో.

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమా అంటే అభిమానుల హంగామా ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పోస్టర్స్, కటౌట్లు, పాలాభిషేకాలు, బాణసంచా.. అబ్బో థియేటర్ల ముందు ఓ రకమైన పండగ వాతావరణం ఉటుంది. ఇక ఒక్కోసారి అభిమానులను నియంత్రించేందుకు పోలీసులకు తమ లాఠీలకు కూడా పనిచెప్పాల్సి ఉంటుంది. 2013లో రిలీజైన అత్తారింటికి దారేది సినిమా ఎలాంటి సెన్సేషన్ సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సినిమా మొత్తం ఆన్ లైన్ లో లీకైనా ఈ మూవీ సంచలన విజయం సాధించింది. పవన సినిమాను థియేటర్లలో చూసేందుకు క్యూలు కట్టారు. కొన్ని చోట్ల ప్రేక్షకులను నియంత్రించేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ లు కూడా చేశారు. అలా అప్పుడు పవన్ కల్యాణ్ సినిమాకు వెళ్లి పోలీసుల చేతిలో లాఠీ దెబ్బలు తిన్న వారిలో ఒక టాలీవుడ్ హీరో కూడా ఉన్నాడు. అతను మరెవరో కాదు సంతోష్ శోభన్. చాలా గ్యాప్ తర్వాత కపుల్ ఫ్రెండ్లీ అనే యూత్ ఫుల్ లవ్ స్టోరీతో మన ముందుకు వస్తున్నాడీ యంగ్ హీరో. మిస్ ఇండియా బ్యూటీ మానస వారణాసి ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ప్రస్తుతం తన సినిమా ప్రమోషన్లలో బిజీ బిజీగా ఉంటున్నాడు సంతోష్ శోభన్. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ తన సినిమాను జనాల్లోకి తీసుకెళుతున్నాడు. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నాడీ ట్యా లెంటెడ్ హీరో. ఈ క్రమంలోనేఒక ఇంటర్వ్యూలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పై ఆసక్తికర కామెంట్స్ చేశాడు సంతోష్. 'నేను పవన్ కల్యాణ్ కు వీరాభిమాని. అత్తారింటికి దారేది సినిమా విడుదల సమయంలో నాపై పోలీసు లాఠీ చార్జ్ కూడా జరిగింది. ఆ సినిమ ఫస్ట్ డే ఫస్ట్ షో నేను కూడా థియేటర్ కు వెళ్లాను. టిక్కెట్లు దొరక్కపోవడంతో కొందరు సినిమా థియేటర్ అద్దాలు పగలగొట్టారు. దీంతో పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. ఆ సమయంలో నేను కూడా అక్కడే ఉన్నాను. పోలీసుల చేతిలో లాఠీ దెబ్బలు తిన్నాను. అలా పోలీసులతో దెబ్బలు తినడం అదే మొదటి, చివరిసారి కూడా' అని చెప్పుకొచ్చాడు సంతోష్ శోభన్. ప్రస్తుతం ఈ యంగ్ హీరో కామెంట్స్ నెట్టింట బాగా వైరలవుతున్నాయి. ముఖ్యంగా పవన్ ఫ్యాన్స్ ఇందుకు సంబంధించిన వీడియోను తెగ వైరల్ చేసేస్తున్నారు.





## క్యారెట్లు తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుందా?

మన శరీరానికి కొలెస్ట్రాల్ చాలా అవసరం. కానీ అది అధికమైతే తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. కానీ ఈ పెరిగిన కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి చాలా శ్రమ పడవల్సి వస్తుంది. అయితే మార్కెట్లో లభించే ఈ కూరగాయలను క్రమం తప్పకుండా తినడం వల్ల కొలెస్ట్రాల్ ఘననీయంగా తగ్గుతుంది. అవే కారెట్లు. శీతాకాలంలో సులభంగా లభించే క్యారెట్లు రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఒక వరం. క్యారెట్లను పోషకాల నిధిగా భావిస్తారు. క్యారెట్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. క్యారెట్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను నయం చేయవచ్చు.

క్యారెట్ల అతిపెద్ద ప్రయోజనం కంటి చూపును మెరుగుపరచడం. వీటిలో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు చాలా ముఖ్యమైనది. దృష్టి లోపం సమస్యను తగ్గిస్తుంది. అందుకే క్యారెట్లను కళ్ళకు ప్రయోజనకరంగా భావిస్తారు. దీనితో పాటు, జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో క్యారెట్లు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వాటిలోని ఫైబర్ మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఎల్లప్పుడూ గ్యాస్, అజీర్ణం లేదా మలబద్ధకంతో బాధపడేవారికి, క్యారెట్ తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

క్యారెట్లు గుండె ఆరోగ్యానికి కూడా మంచివి. వీటిలోని పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. క్యారెట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు. చర్మాన్ని అందంగా, ప్రకాశవంతంగా ఉంచడంలో క్యారెట్లు కూడా ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. దీనిలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని లోపలి నుంచి పోషిస్తాయి. చర్మ ముడతలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యారెట్ రసం తాగడం వల్ల చర్మానికి సహజమైన మెరుపు వస్తుంది.క్యారెట్లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కూడా సహాయపడతాయి. దీని పోషకాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. అంటే క్యారెట్‌లను సలాడ్, కూరగాయలు లేదా జ్యూస్ రూపంలో ఉపయోగించవచ్చు. శీతాకాలంలో ప్రతిరోజూ ఒకటి లేదా రెండు క్యారెట్‌లను పచ్చిగా లేదా జ్యూస్‌గా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే ఎక్కువగా తీసుకోవడం వల్ల కొంతమందిలో చర్మం పసుపు రంగులోకి మారడం (కెరోటినీమియా) వంటి చిన్న దుష్ప్రభావాలు ఏర్పడతాయి. కాబట్టి సమతుల్య పరిమాణంలో తినడం మంచిది.



## కాలేయాన్ని కడిగిన ముత్యంలా మెరిపించే పండు ఇది.

పండ్లు కాలేయ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో సమృద్ధిగా ఉండే పండ్లు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా ఆపిల్స్, కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి, విషాన్ని తొలగించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. పండ్లలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి కాలేయం నుంచి మలినాలను తొలగించడానికి, వాపును తగ్గించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడతాయి. యాపిల్‌లోని పెక్టిన్, ఫైబర్ కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడతాయి. ఇది శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కాలేయంపై ఒత్తిడిని తగ్గిస్తుంది.

యాపిల్స్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. వాటిలో ఉండే ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడంలో యాపిల్స్ ఉపయోగకరంగా భావిస్తారు. యాపిల్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాపిల్స్ లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, అవి ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. దీంతో తరచుగా వచ్చే ఆకలిని నివారిస్తుంది. బరువు నియంత్రణలో ఉంచడానికి సహాయపడుతుంది. యాపిల్‌లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇవి సాధారణ ఇన్ఫెక్షన్లను నివారించడంలో, శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడతాయి. యాపిల్‌లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి చర్మాన్ని పోషిస్తాయి. దాని ప్రకాశాన్ని పెంచుతాయి. అకాల చర్మ ముడతలను నివారిస్తాయి.

## టీమిండియాకు మరో బ్యాడ్‌న్యూస్.

నమీబియాతో జరిగే మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ పాల్గొనడంపై అనుమానాలు మొదలయ్యాయి. ఓనివేదికల ప్రకారం, అభిషేక్ శర్మ అనారోగ్యంతో బాధపడుతున్న్డు. ఢిల్లీలో టీం ఇండియాతో ప్రాక్టీస్ చేసేందుకు రాలేదు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆటగాళ్లందరూ ప్రాక్టీస్ చేశారు. కానీ అభిషేక్ ఆ గ్రూప్‌లో కనిపించలేదు. అభిషేక్ శర్మ కడుపు సమస్యతో బాధపడుతున్నాడని, అందువల్ల ప్రాక్టీస్ చేయలేకపోతున్నాడని నివేదికలు సూచిస్తున్నాయి. భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ కూడా ఈ విషయంపై కీలక అప్డేట్ అందించాడు.

అభిషేక్ శర్మ ఆడటంపై సందిగ్ధం..?

ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన టెండెస్కతే, ఇంకా రెండు రోజులు మిగిలి ఉన్నాయని, నమీబియాతో జరిగే మ్యాచ్‌కు అభిషేక్ అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నానని తెలిపాడు. టీం ఇండియా అసిస్టెంట్ కోచ్ ప్రకటన ప్రకారం అభిషేక్ శర్మ ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నాడని, రెండవ మ్యాచ్‌లో అతను పాల్గొనడం సందిగ్ధం నెలకొంది. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో మొదటి బంతికే ఔటవడం ద్వారా అభిషేక్ శర్మ మొదటి మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు.

సంజు సామ్సన్ కు లక్కీ ఛాన్స్..?

నమీబియాతో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆడకపోతే, సంజు సామ్సన్ తిరిగి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి రావొచ్చు. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 12న జరుగుతుంది. సంజు, ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించవచ్చు. మొదటి మ్యాచ్‌లో సంజు సామ్సన్‌కు అవకాశం రాలేదు. ఇషాన్ కిషన్ అద్భుతమైన ఫామ్ కారణంగా అతను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పుకున్నాడు. అయితే, అభిషేక్ లేనప్పుడు సంజూకు అవకాశం లభించవచ్చు.

బుమ్రా రీఎంట్రీ..

అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్ కు దూరమైన జస్ప్రీత్ బుమ్రా రెండవ మ్యాచ్ కు తిరిగి రానున్నాడు. ఢిల్లీలో జరిగిన ప్రాక్టీస్ సెషన్ లో ఆటగాడు ఫిట్ గా కనిపించాడు. ప్రశ్న ఏమిటంటే, బుమ్రా ఫిట్ గా ఉంటే సిరాజ్ ను ఆడిస్తారా లేదా అనేది చూడలి. సిరాజ్ మొదటి మ్యాచ్ లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన సంగతి తెలిసిందే. మరి సిరాజ్ ను తప్పించే సాహసం చేస్తారా అనేది చూడాలి. టీం ఇండియాకు మరో శుభవార్త ఏమిటంటే వాషింగ్టన్ సుందర్ జట్టులోకి వచ్చాడు. న్యూజిలాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో ఈ ఆటగాడు సైడ్ స్ట్రెయిన్ తో బాధపడ్డాడు. కానీ ఇప్పుడు పూర్తిగా ఫిట్ గా మారాడు.




## గర్ల్ ఫ్రెండ్‌కే కాదు, ఫ్యామిలీకి నో ఎంట్రీ..


ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచ కప్ సమయంలో ఆటగాళ్లను వారి కుటుంబాలతో ఉండనివ్వకూడదనే ప్రస్తుత విధానానికే కట్టుబడి ఉండాలని భారత క్రికెట్ నియంత్రణ బోర్డు నిర్ణయించింది. టీం ఇండియా ఆటగాళ్లు అభ్యర్థనలు చేసినా.. బీసీసీఐ మాత్రం ఒప్పుకోలేదు. ప్రధాన టోర్నమెంట్ల కోసం ఇప్పటికే అమలులో ఉన్న మార్గదర్శకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సవరించకూడదని బోర్డు నిర్ణయించింది. ఈ క్రమంలో హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ ల రిక్వెస్ కూడా ఒప్పుకోలేదంట. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ లో భారత జట్టు 1-3 తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన తర్వాత విదేశీ పర్యటనలతోపాటు, కీలక టోర్నమెంట్ల సమయంలో ఫ్యామిలీతో కలిసి ఉండడంపై బీసీసీఐ కఠినమైన నియమాలను జారీ చేసింది. అధికారిక విధానం ప్రకారం, ఆటగాళ్ళు తమ కుటుంబాలను 14 రోజుల వరకు తమతో తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. అయితే పర్యటన 45 రోజుల కంటే ఎక్కువ కాలం ఉంటుంది.

2026 టీ20 ప్రపంచ కప్ సందర్భంగా ఆటగాళ్ల అభ్యర్థనను తిరస్కరించిన బీసీసీఐ.. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, ఆటగాళ్ల భార్యలు లేదా కాబోయే భార్యలు జట్టుతో ప్రయాణించి వారితో ఉండవచ్చా అనే దానిపై బీసీసీఐ నుంచి వివరణ కోరింది. ఈ క్రమంలో బీసీసీఐ ఈ అభ్యర్థనను తిరస్కరించింది. కుటుంబ సభ్యులను ఆటగాళ్లతో ఉండటానికి అనుమతించబోమని పేర్కొంది.

టీమిండియా షెడ్యూల్..

ఫిబ్రవరి 7న ముంబైలోని వాంఖడే స్టేడియంలో అమెరికాపై 29 పరుగుల తేడాతో భారత్ తమ టీ20 ప్రపంచ కప్ 2026 ప్రచారాన్ని ప్రారంభించింది. మార్చి 8న భారత్ ఫైనల్‌కు చేరుకుంటే టీమిండియా ఆటగాళ్ల షెడ్యూల్ ఒక నెల కంటే కొంచెం ఎక్కువ సమయం పడుతుంది. కుటుంబ సభ్యులతో గడపడానికి బీసీసీఐ నిర్దేశించింది కేవలం 14 రోజులే. దీంతో ఆటగాళ్లు బీసీసీఐని అభ్యర్థించారు. కానీ ఇందుకు బోర్ట్ ఏమాత్రం ఒప్పుకోలేదు.

తొలి విజయం తర్వాత, జట్టు ముంబై నుంచి ఢిల్లీకి ప్రయాణించింది. ఇప్పుడు ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో జరిగే గ్రూప్-స్టేజ్ మ్యాచ్ కోసం శ్రీలంకకు వెళ్లనుంది. ఆ తర్వాత తమ చివరి గ్రూప్ మ్యాచ్ కోసం భారతదేశానికి తిరిగి రానుంది. మెన్ ఇన్ బ్లూ సూపర్ 8, నాకౌట్ దశలకు చేరుకుంటే, ఈ ప్రయాణం మరింత పెరగనుంది. ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు అనేక ద్వైపాక్షిక సిరీస్‌లను కూడా ఆడింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులను జట్టుతో ఉండటానికి అనుమతించలేదు.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.